NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2013

# TELUGU HOME LANGUAGE: PAPER II

Time: 2½ hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of  pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2013

1. వ భాగము

**పద్యాలు – POEMS**

1.1 **చూసిన పద్యాలు: SEEN POEMS**

ఈ భాగంలో నాలుగు (4) పద్యములు ఉంటాయి. రెండు (2) పద్యములకు సంబంధించిన ప్రశ్నలు మీరు వ్రాయాలి.

A. **సంక్రాంతి**

1.1.1 **CONTEXTUAL**

1. వచ్చింది! వచ్చింది! సంక్రాంతి!
తెచ్చింది! తెచ్చింది! నవకాంతి!!
ముత్యాల ముగ్గులు
ముంగిళ్ళు నిండాయి
ముగ్గుల్లో గొబ్బిళ్ళు
ముచ్చటలు గొల్పాయి!

2. హరిదాసు గీతాలు
ఆనంద మందించు
బసవన్న నాట్యాలు
కనువిందు కల్గించు

3. పశువులకు పూజలూ
బహుశ్రద్ధతో జరుగు
భోగి మంటల వెలుగు
చూడ హర్షము కలుగు

4. పంటసిరులింటింట
దండిగా నిండేను
పండగల సరదాలు
పంచు ఆనందాలు.
వచ్చింది! వచ్చింది! సంక్రాంతి!
తెచ్చింది! తెచ్చింది! నవకాంతి!!

IEB Copyright © 2013

(a) సరైన క్రియా పదాలతో ఖాళీలను పూరించండి.

(i) నేను నిన్న రాత్రి సినిమా ____________________ (చూచు) (1)

(ii) కమల రేపు ముగ్గులు ____________________ (వేయు) (1)

(iii) కోయిల మధురంగా ____________________ (పాడు) (1)

(iv) నేను, రవి, బాషా సాయంత్రం ఆటలు ____________ (ఆడు) (1)



(b) పై బొమ్మలు చూడండి. కింది పదాలు ఉపయోగిస్తూ సంక్రాంతిని గురించి రాయండి.

ముంగిళ్ళు , కీర్తనలు , నాట్యాలు , హర్షం, ధాన్యం, గాలిపటాలు. (6)

1.1.2 **ESSAY**

ఈ "సంక్రాంతి" పద్యమునకు ఒక చిన్న వ్యాసము వ్రాయండి. మీ వ్యాసములలో ఈ పద్యమును వ్రాసినవారు, పద్యం అర్థము, పద్యము నీతి ఉండాలి. (10)

B. ఎన్నో బొమ్మలు

1.1.3 **CONTEXTUAL**

ఎన్నో బొమ్మలు ఎన్నో సొమ్ములు
ఎన్ని తెచ్చినా అన్ని వలదనె

తల్లి చెప్పినా తండ్రి చెప్పినా
ఎందరు చెప్పిన ఏడుపు మానడు

అపుడా బాలుని అల్లరి మాన్పగ
మంచి ఉపాయము నెంచిరి అందరు

అతని చేతికి అద్దము నిచ్చిరి
అద్దము లోపల అగపడె చంద్రుడు

ఆకాశములో అది శశి బింబము
శిశువు చేతిలో శశి ప్రతిబింబము

అది గని నవ్వెను ముదమున బాలుడు
అది గని నవ్విరి అమ్మా నాన్నా

అది గని జాబిలి ఆనందించెను
ఆనందించిన వెలిగె జగమ్ములు

మీ రెరుగుదురా మారాం చేసిన
గారపు బాలుడు శ్రీరాముడనీ

చంద్రునికై చేజాచెను కావున
రామచంద్రుడను నామము కలిగెను.

– నండూరి రామమోహనరావు

(a) ప్రశ్నలు

(i) బాలుడు ఏమని మారాం చేశాడు? (1)

(ii) ఏ ఉపాయంతో బాలుని అల్లరి మాన్పారు? (1)

(iii) ఆ బాలుని పేరేమి? చంద్రునికై చేతులు జాచెను కాబట్టి, అతనికి ఇంకొక పేరు వచ్చెను. ఏమిటది? (1)

IEB Copyright © 2013

(b) ఈ క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి:

(i) చందమామ కావాలని రాముడు ______ చేశాడు. (1)

(ii) అద్దంలో __________ కనిపించాడు. (1)

(c) ఈ క్రింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి వ్రాయండి:

(i) కనుల విందు (1)

(ii) మారాం చేయు (1)

(d) ఈ క్రింది వాక్యాల్లోని క్రియాపదాలు ఏ కాలాన్ని తెలుపుతున్నాయో గుర్తించండి:

(i) నేను వ్రాస్తున్నాను. (1)

(ii) నేను వ్రాసాను. (1)

(iii) నేను వ్రాస్తాను. (1)

1.1.4 **ESSAY**

ఈ "ఎన్నో బొమ్మలు" పద్యమునకు చదివి, దానిని ఒక చిన్న వ్యాసము వ్రాయండి. మీ వ్రాసన వ్యాసములలో ఈ పద్యమున నీతి, వ్రాసినవారు పేరు, మరియు పద్యం అర్థం ఉండాలి. (10)

## C. ఋతువులు

వసంతఋతువు వచ్చింది
వసుధకు అందం తెచ్చింది
పచ్చనిపచ్చని చిగుళ్లతో
పరవశాన్ని కలిగించింది.

గ్రీష్మఋతువు వచ్చింది
ఎండలు మెండుగ తెచ్చింది
మండే సూర్యుని జ్వాలలతో
మలమల జగతిని మాడ్చింది.

వర్షఋతువు వచ్చింది
వానలు వరదలు తెచ్చింది
ఊటల నీటిని నింపింది
ఉర్వికి ఊరట నిచ్చింది.

### 1.1.5 **CONTEXTUAL**

ప్రశ్నలు

జతపర్చండి /రాయండి :

(a) వసంత ఋతువులో ఎండలు ఎక్కువ (2)

(b) వర్ష ఋతువులో వానలు కురుస్తాయి (2)

(c) శరదృతువులో చెట్లు రాలుతాయి (2)

(d) శిశిర ఋతువులో చెట్లు చిగురిస్తాయి (2)

(e) గ్రీష్మ ఋతువులో చల్లని వెన్నెల (2)

### 1.1.6 **ESSAY**

ఈ పై ఇచ్చిన "ఋతువులు" పద్యమునకు మీరు ఒక వ్యాసము వ్రాయాలి. మీ వ్యాసములలో పద్యం వ్రాసినవారు పేరు, పద్యం అర్థము, పద్యము నీతి ఉండాలి. (10)

D. గంగిగోవు పాలు

### 1.1.7 CONTEXTUAL

అ. గంగిగోవు పాలు గంటెడైనను చాలు
కడవెడైన నేమి ఖరముపాలు
భక్తి కలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ! వినుర, వేమ!

ఆ. నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
తళుకు బెళుకుఱాలు తట్టెడేల?
కులము నుద్ధరించు కొడు కొక్కడే చాలు
విశ్వదాభిరామ! వినుర, వేమ!

ప్రశ్నలు:

(a) ఈ పద్యముల వ్రాసిన కవి ఎవరు?

(b) ఈ పద్యమునకు నీతి ఏమి?

(c) క్రింది ఇచ్చిన పదములకు అర్థములు వ్రాయండి

(i) గంగిగోవు

(ii) ఖరము

(iii) గోడు (10)

### 1.1.8 ESSAY

"గంగిగోవు పాలు" పద్యము మీకు ఇష్టమా/ఇష్టం లేదా వ్రాయండి. మరియు పద్యం వ్రాసినవారు, పద్యం అర్థం, పద్యం నీతి కూడ వ్రాయాలి. ఈ వ్యాసము చిన్నదిగా ఉండాలి.

(10)
**[20]**

## 1.2 చూడని పద్యాలు : UNSEEN POEMS

ఈ క్రింది రెండు పద్యాలు చదివి ఏ ఒక పద్యము ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

### 1.2.1 ESSAY

ఈ క్రింది పద్యమునకు ఒక చిన్న వ్యాసము వ్రాయండి. వ్యాసములో ఆ పద్యమును వ్రాసినవారు, పద్యం అర్థం, పద్యమున నీతి ఉండాలి.

క॥ కమలములు నీటఁబాసినఁ
గమలాప్తుని రశ్మిసోఁకి కమలినభంగిఁ
దమతమ నెలవులుదప్పినఁ
దమమిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ. (10)

లేక

### 1.2.2 CONTEXTUAL

గీ॥ ఉప్పుకప్పురంబు నొక్క- పోలికనుండుఁ
జూడఁజూడరుచుల జాడవేఱు
పురుషులందుఁ బుణ్యపురుషులు వేఱయా
విశ్వదాభిరామ వినరవేమ.

ప్రశ్నలు

(a) ఉప్పు కప్పురంబు నొక్క __________ నుండు

__________ చూడ __________ జాడ వేరు

పురుషులందు __________ పురుషులు వేరయా

విశ్వధాభిరామ __________ వేమ

(5)

IEB Copyright © 2013

(b) ఈ క్రింది వాక్యములు నిజమా/అభద్దమా వ్రాయండి.

| | |
|---|---|
| ఉప్పు చక్కెర ఒకే రకంగా ఉండును | నిజము/అభద్దము |
| ఉప్పు కర్పూరము ఒకే రుచిగా ఉండును | నిజము/అభద్దము |
| ఉప్పు కర్పూరము జాడ ఒకే రకముగా ఉండును | నిజము/అభద్దము |
| పురుషులందరు ఒకే రకంగా ఉందురు | నిజము/అభద్దము |
| పుణ్య పురుషులు వేరుగా ఉందురు | నిజము/అభద్దము |

(5)
**[10]**

**30 marks**

2. వ భాగము

**COMPULSORY**

**NOVEL** నవల

ఈ క్రింది నవలల నుండి ఏదైన నవల గురించి వ్రాయండి.

2.1 ఈ క్రింది ఇచ్చిన పేరా "మిత్రలాభము" లోనిది, అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.




పూర్వము ఒక అరణ్యములో ఒక చెరువు గట్టుమీద ఒక మర్రి చెట్టు ఉండెను. ఆ చెట్టుమీద ఒక కాకియు, చెట్టుక్రింద కన్నములో ఒక ఎలుకయు, చెరువులో ఒక తాబేలును నివసించుచుండెను. క్రమముగా వాటికి స్నేహము కుదిరెను. కొన్నినాళ్ళకు ఒక వేటకానిని తప్పించుకొని వచ్చిన ఒక లేడికూడ వాటితో స్నేహము చేసెను.

వాటిలో దేనికి ఏ ఆపద వచ్చినను మిగిలిన మూడును ఆదుకొనుచు చాల కాలము సుఖముగా బ్రతికెను.

ఒకనాడు అడవికి మేతకు పోయిన లేడి తిరిగివచ్చుటకు ఆలస్యమైనది. చెరువుగట్టుమీదికి వచ్చి తాబేలును, కన్నమునుండి బయటకు వచ్చి ఎలుకయు, చెట్టుమీదనుండి కాకియు, తమ మిత్రము యొక్క రాకకు ఎదురు చూచుచు ఉండెను.

ఇంతలో ఆనాడు వేటలో ఏమియు దొరకనందుకు విచారించుచు ఒక వేటకాడు అలసి దాహముతో ఆ చెరువు సమీపమునకు వచ్చెను. వలను, బుట్టను గట్టున పెట్టి చెరువులో నీరు త్రాగుటకు రేవులో దిగుచు కొంత దూరమున ఉన్న తాబేలును చూచెను. తనకు ఆ పూటకు మాంసము దొరికినది అని సంతసించుచు వెంటనే దానిని పట్టుకొని త్రాటితో కట్టి అక్కడ పెట్టి నీరు త్రాగుటకు పోయెను. కాకియు, ఎలుకయు తమ మిత్రము కట్టుబడుట చూచి మిక్కిలి దుఃఖించి దానిని రక్షించుటకు ఉపాయము ఆలోచించుచుండెను. ఇంతలో లేడి ఇంటికి వచ్చుచుండెను. కాకి దానికి ఎదురుగా పోయి తాబేలునకు వచ్చిన ఆపదను తెల్పెను. క్షణము సేపు లేడి కాకితో మాటాడెను.

IEB Copyright © 2013

అంతట నీరు త్రాగి వేటకాడు గట్టుమీదికి వచ్చుసరికి అతనికి కనపడునట్లు లేడి చచ్చినదానివలె పడిపోయెను. కాకి లేడిమీద వ్రాలి ముక్కుతో పొడువసాగెను. అదిచూచి వేటకాడు లేడి చచ్చినది అనుకొని, దాని మాంసమునకు ఆశపడి అటు పరుగిడసాగెను.

తన మిత్రము ఐన తాబేలును ఎట్లు విడిపింతునా అని చింతించుచు కన్నములో నుండి చూచుచుండిన ఎలుక ఆ సందు చూచి, చర చర పోయి తాబేటి కాళ్ళ కట్లుకొరికి మరల కన్నములో దూరెను. వెంటనే తాబేలు చెరువులోనికి జారెను.

అక్కడ, వేటకాడు అంత దూరమున ఉండగానే కాకి చెట్టు మీదికి ఎగిరిపోయెను. లేడి అడవిలోనికి చెంగున గంతువేసెను. లేడి దక్కకపోగా తాబేలుకూడ పోయినందుకు విచారించుచు వేటకాడు ఇంటికి పోయెను.

2.1.1 ప్రశ్నలు

(a) తాబేలు వేటకానికి ఎట్లు పట్టుపడెను ? (3)

(b) తాబేలును తప్పించుటకు లేడి చేసిన ఉపాయమేమి ? (3)

(c) వేటకాడు ఏమనుకొనుచు ఇంటికి పోయెను ? (3)

వాక్యపూరణము

2.1.2 లేడికి ఎదురుగపోయి కాకి తాబేలునకు వచ్చిన __________ ను తెల్పెను. (1)

2.1.3 *ఈ క్రిందిమాటలను సొంతవాక్యములలో ఉపయోగింపుడు :*

(a) తప్పించుకొనుట (3)

(b) ఎదురుచూచుట (3)

(c) ఊహించుట (3)

(d) అపద (3)

(e) ఆశపడుట (3)

**[25]**

## లేక

2.2 మీరు చదివిన ఒక మంచి ప్రముఖ నవలను (తెలుగు నవల) నీ సొంత వాక్యములలో $1\frac{1}{2}$ పేజీలకు మించకుండా వ్రాయండి. **[25]**

**25 marks**

3. వ భాగము

**నాటకము** **DRAMA**

3.1 "కన్యాశుల్కం" నాటకము గురించి వివరంగా $1\frac{1}{2}$ నుండి 2 పేజిలకు మీ సొంత మాటలలో వ్రాయండి (25)

**లేక**

3.2 "సెలవు చీటీ" నాటకమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.



# సెలవు చీటీ

(బడి ముగిసినది. మూడవతరగతి గదినుండి పిల్లలు అందరును ఆటలకు పోవుచుండిరి. సరళ అను పిల్ల ఆగి ఉపాధ్యాయురాలిని సమీపించెను.)

సరళ :— నమస్కారమండీ.

ఉపాధ్యాయురాలు :— ఏమి, సరళా? ఏదేని పనిఉన్నదా ?

స. :— రేపు నాకు సెలవు కావలెనండి.

ఉ. :— ఎందుకు ?

స. :— మా అమ్మకు జ్వరము వచ్చినది. నేటి ఉదయము ఆమెకు తోడుగా ఆసుపత్రికి పోతిని. డాక్టరుగారు రేపు ఉదయము రెండు మూడు గంటలసేపు ఆసుపత్రిలో ఉండునట్లు రమ్మనిఅన్నారు. ఏదో పరీక్ష చేయవలెనట. అందువలన నేను రేపు బడికి రాలేను.

ఉ. :— అయ్యో, పాపము ! కాని మీనాయనగారు ఊరిలో లేరా ?

స. :— ఉన్నారండి. కాని వారికి సెలవు దొరుకుట కష్టము.

ఉ. :— అట్లేపొమ్ము. సెలవుచీటి వ్రాసియిచ్చి పొమ్ము.

స. :— నేను ఇంతవరకు ఎప్పుడును సెలవుచీటి వ్రాయలేదండి. నాకు వ్రాయరాదు.

ఉ. :— దానిలో ఏమి ఉన్నది ? కాగితము తెమ్ము. ఇప్పుడే వ్రాయుదువుగాని.

స. :— ఇదిగోనండి.

IEB Copyright © 2013

ఉ. :— మొదలుపెట్టుము. ముందుగా నీవు ఎక్కడనుండి ఏ తేదీన వ్రాయుచున్నావో పూర్తిగా వ్రాయుము. ఇది నీ విలాసము అన్నమాట. అది కాగితములో పైన కుడి ప్రక్కను ఉండవలెను.

స. :— సరేనండి. వ్రాసితిని.

ఉ. :— ఇక ఎడమ ప్రక్కను నీవు ఎవరికి ఉత్తరము వ్రాయుచున్నావో వారి విలాసము వ్రాసి వారికి నమస్కారము వ్రాయవలెను, పిమ్మట నీవు వ్రాయవలసిన విషయము వ్రాసి సంతకము చేయవలెను.

స. :— దయచేసి రెండు నిమిషములు ఆగండి. వ్రాసిఇచ్చెదను.

ఉ. :— సరే.

స. :— ఇదిగోనండి సెలవుచీటి. సరిగా ఉన్నదా ? మా ఇంటి వద్దనుండి వ్రాసినట్లు వ్రాసితిని. (సెలవుచీటిని చదువును.)

| | |
|---|---|
| శ్రీమతి పద్మావతిగారు, | ఇంటినెంబరు 3-75, |
| మూడవతరగతి ఉపాధ్యాయురాలు, | పో. సిరిపురము, |
| బాలికల పాఠశాల, | ఆదిలాబాదు జిల్లా |
| పో. సిరిపురము, | 10-9-1970 |

ఆదిలాబాదు జిల్లా.

అమ్మా,

నమస్కారము. రేపు ఉదయము మా అమ్మతో నేను ఆసుపత్రికి తోడు వెళ్ళవలెను. కనుక బడికి రాలేను. అందువలన రేపు నాకు సెలవు దయచేయుడు.

ఇట్లు

విధేయురాలు,

సిరిపురపు సరళ,

మూడవతరగతి

ఉ. :— బాగున్నది. ఇంటివద్దనుండి వ్రాసినట్లు వ్రాసితివి కదా. ఈ చీటిని ఏమిచేయుదువు ?

స. :— పంపుటకు ఎవ్వరును లేరండి. కవరులోపెట్టి పోస్టులో వేతును.

ఉ. :— (నవ్వుచు) కవరుమీద నా విలాసము లేకుండనే పోస్టులో వేయుదువా ?

స. :– మరచితినండి. చీటిలో ఎడమ ప్రక్కనడున్న మీ విలాసమే వ్రాసి పోస్టుచేసెదను.

ఉ. :– ఇక ఎప్పుడు సెలవు కావలసినను ఇట్లే చీటి వ్రాయవలెను. గుర్తుంచుకొనుము.

స. :– మంచిదండి. నమస్కారము.

3.2.1 (a) శెలవు అడిగిన విధ్యార్థి పేరు ఏమి? (1)

(b) ఆ విద్యార్థి ఎన్నో తరగతి చదువుతున్నది? (1)

(d) ఏ రోజు శెలవు కావాలని అడిగెను?

3.2.4 ఎందుకు శెలవు కావలనని అడిగెను? (1)

3.2.5 ఉపాధ్యాయురాలు పేరు ఏమి? (1)

3.2.6 శెలవు చీటిని ఏ రోజు వ్రాసెను? (1)

3.2.7 బడి ఏఊరిలో ఉన్నది? (1)

3.2.8 ఆ బడి ఏ జిల్లాలో ఉన్నది? (1)

3.2.9 ఆ విధ్యార్థి ఇంటి నంబరు ఎంత? (1)

3.2.10 ఆ విధ్యార్థి అమ్మతో ఎందుకు ఆస్పత్రికి వెళ్ళుతున్నది? (1)

3.3 ఈ క్రింది వాక్యములలోని ఖాళీలను పూరించండి.

3.3.1 రేపు నాకు __________ కావలెనండి

3.3.2 మీ నాన్నగారు __________ ఊరిలో లేరా?

3.3.3 శెలవు చీటి __________ ఇచ్చి పొమ్ము.

3.3.4 __________ నీవు ఎక్కడ నుండి ఏ __________ వ్రాయుచున్నావో పూర్తిగా వ్రాయుము. (5)

3.4 ఈ క్రింది వాక్యములను సరిగా వ్రాయండి

3.4.1 వచ్చినది అమ్మకు మా జ్వరము (1)

3.4.2 రేపు రాలేదు బడికి నేను అందువలన (1)

3.4.3 పాపము మీ నాయనగారుకాని అయ్యో లేరా ఊరిలో (1)

3.4.4 పొమ్ము పొమ్ము అట్టిచీటి వ్రాసి ఇచ్చి శెలవు కుడి కాగితములో అది పైన ఉండవలెను ప్రక్కన (1)

IEB Copyright © 2013

3.4.5 (1)

3.5 ఈ క్రింది వాక్యములు నిజమా/అబద్ధమా వ్రాయండి

3.5.1 విద్యార్థి పేరు సిరిపురమం పద్మ నిజము/అబద్ధము (1)

3.5.2 ఉపాధ్యాయురాలు పేరు అదిలాబాదు. నిజము/అబద్ధము (1)

3.5.3 సరళ అమ్మకు కీళ్ళ నొప్పి వ్యాది నిజము/అబద్ధము (1)

3.5.4 సరళ బడి పేరు బాలల పాఠశాల నిజము/అబద్ధము (1)

3.5.5 సరళ ఇంటి నంబరు 3-75 నిజము/అబద్ధము (1)

**[25]**

**Total: 80 marks**

IEB Copyright © 2013